

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ **జీవగడ్డ**

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , శుక్రవారం 27-02-2026 సంపుటి :02 సంచిక : 140 పేజీలు :04 వెల : 3.00


# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దు



అమరావతి, ఫిబ్రవరి 26 : కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు.కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు. ఇవాళ (గురువారం) ఐసీసీసీలో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి , విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా , కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరయ్యారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలి.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పనిసరిగా పాలు అందజేయాలని నిర్దేశించారు. ఇందుకోసం విజయా డైరీ నుంచి పాలు సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీని వినియోగించాలని దిశానిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కొక మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో ట్రాన్స్‌పోర్ట్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఎలక్ట్రికల్ బస్సులపై అధ్యాయనం చేయాలి.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్సుల ఏర్పాటు పైన అధ్యాయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని హుకుం జారీ చేశారు. ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్స్‌ని ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.



## తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోంది

తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. 2

## శవాల మీద పేలాలు
# ఏరుకుంటున్నారు



### మంత్రి పొంగులేటి ధ్వజం

హైదరాబాద్, ఫిబ్రవరి 26: బావా, బావమరిది పెయిడ్ ఆర్టిస్టులతో తమ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఒళ్లంతా విషాన్ని నింపుకుని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎక్కడ ఏ ఘటన జరిగినా కేటీఆర్ అండ్ కో శవాల మీద పేలాలు ఏరుకుంటున్నారని ఆగ్రహించారు. ఏ ఎన్నికలొచ్చినా కాంగ్రెస్ ప్రజాదరణ పొందుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ గెలుపును 2

# ఖర్గేని కలిసిన జగ్గారెడ్డి



ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను.. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఇవాళ(గురువారం) ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కూడా ఈ విషయంపై మాట్లాడానని అన్నారు. 2

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



# ముఖ్యమంత్రిపై ఎందుకింత అక్కసు?

రాష్ట్రానికి ముఖ్యమంత్రి నాయకుడు. వ్యక్తులు, పార్టీల ఇష్టాయిష్టాలతో పనిలేకుండా ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన స్థానం అది. తెలంగాణలో మాత్రం ఇందుకు విరుద్ధమైన వాతావరణం నెలకొన్నది. తమ కుటుంబ సభ్యులు తప్ప మరెవరూ ఆ స్థానంలో ఉన్నా వారిని అవమానించడమే లక్ష్యంగా కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తున్నది.తెలంగాణ ఉద్యమాన్ని కవచంగా వాడుకొని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులైన చంద్రబాబునాయుడు, వై.ఎస్.రాజశేఖరరెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్‌రెడ్డిలపై ఇష్టారీతిన విమర్శలు చేశారు. స్వరాష్ట్ర కాంక్ష అత్యున్నత దశలో ఉన్నందున ప్రజలు కూడా వాటిని పెద్దగా పట్టించుకోలేదు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే పూర్తి నిరంకుశ వైఖరిని ప్రదర్శించారు. పాలనలో లోపాలపై ప్రశ్నించిన ప్రతి ఒక్కరిని తెలంగాణ ద్రోహులుగా, వ్యతిరేకులుగా ముద్ర వేసి నోర్లు మూయించారు. రాయడానికి వీలుకాని రీతిలో ప్రతిపక్ష నేతలను బూతులు తిట్టారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల తీరుతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్‌ను గెలిపించారు. ఇది జీర్ణించుకోలేని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత, ఇంకా ఆ పార్టీ నాయకులు నిత్యం ముఖ్యమంత్రి వ్యక్తిత్వ హననమే లక్ష్యంగా అంతులేని దుష్ప్రచారానికి తెరలేపారు. తన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎవరైనా చిన్న విమర్శ చేస్తే "గౌరవ ముఖ్యమంత్రిని విమర్శిస్తారా" అంటూ కేటీఆర్ సూక్తులు చెప్పేవారు. ఆ స్థానంలో మరో నాయకుడు వస్తే మాత్రం 'హౌలాగాడు', 'గుంపు మేస్త్రీ', 'చిల్లరగాడు'... లాంటి అసభ్య పదజాలం వాడుతూ తన బుద్ధిని చాటుకుంటున్నారు.తండ్రి అధికారంలో ఉన్న పదేళ్లపాటు యువరాజుగా చలామణి అయిన కేటీఆర్, తన అడుగులకు మడుగులొత్తే అధికారులను నియమించుకొని ఫోన్ ట్యాపింగ్ వంటి అనైతిక చర్యలకు పాల్పడ్డారు. ప్రతి స్కీమ్‌ను స్కామ్‌గా మార్చి భారీగా పోగేసుకున్నారు. ఒక దశలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడమే తరువాయి అన్నట్లు మంత్రులు, అనుచరులు ప్రకటనలు గుప్పించారు. కేటీఆర్ సైతం ఆ కలల్లో విహరించారు. కానీ ఆ కుర్చీని తండ్రి వీడలేదు. తర్వాతి ఎన్నికల్లో కేసీఆర్‌ను ప్రజలు ఇంటికి పంపించారు. ఆ అసంతృప్తికి అహంకారం తోడవడంతో కేటీఆర్‌లో విచక్షణ నశించింది. ముఖ్యమంత్రిని దూషించడం, ఆ పదవిని అవమానించడమే కేటీఆర్ తన ఏకైక లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకుగాను సొంత మీడియాతోపాటు, వందలాది యూట్యూబ్ చానెళ్లను, వేలాది సంఖ్యలో వెబ్‌సైట్లను ఏర్పాటు చేయించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు.రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సర్వసాధారణం. ఒక్కో దశలో అవి శ్రుతి మించడం, మళ్ళీ వెంటనే సర్దుకోవడం సహజంగానే జరుగుతుంది. కానీ తెలంగాణలో మాత్రం కేసీఆర్ కుటుంబం ప్రజాస్వామ్య సంప్రదాయాలను, కట్టుబాట్లను గంగలో కలిపేసింది. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తమ కుటుంబానికి జేజేలు కొట్టాలని భావిస్తోంది. తమను వ్యతిరేకించిన వారిని అవమానిస్తోంది. ఏ విమర్శలు చేయాలీ, ఏమి చేయకూడదనే కనీస జ్ఞానం బీఆర్ఎస్‌లో లోపిస్తోంది.యువతరాన్ని క్రీడల వైపు మళ్లించే ఉద్దేశంతో ప్రపంచ ప్రసిద్ధ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడిన సందర్భంలోనూ, కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు కువిమర్శలు చేశారు. ముఖ్యమంత్రి ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వెక్కిరిస్తూ బీఆర్ఎస్ కార్యాలయంలో ఓ స్కిట్ వేయడం వారి దిగజారుడుతనానికి పరాకాష్ఠ. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో డ్రగ్స్ విషవలయం పల్లెపల్లెకూ పాకింది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ అంశంపై దృష్టి సారించకపోవడంతో చిన్నపిల్లలు సైతం డ్రగ్స్ విషకౌగిలిలో చిక్కుకున్నారు. యువతను డ్రగ్స్ బారి నుంచి కాపాడి, క్రీడల వైపు మళ్లించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడారు. ఒలింపిక్స్ పతకాలే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. ఇలాంటి అంశాల్లో కూడా ముఖ్యమంత్రిపై బీఆర్ఎస్ నేతలు కువిమర్శలు చేస్తున్నారు. ముఖ్యమంత్రిని దూషిస్తున్న కేటీఆర్ ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. పదేళ్ల బీఆర్ఎస్ కుటుంబ పాలనలోని అవినీతి పైన, అప్రజాస్వామిక, ప్రజా వ్యతిరేక విధానాలపైన రేవంత్‌రెడ్డి అలుపెరుగని పోరాటం చేయడంతోనే ప్రజలు ఆయన నేతృత్వంలోని పార్టీకి పట్టం కట్టారు. ఈ విషయం మరిచి బూతులు, వెకిలి విమర్శలతో రేవంత్‌రెడ్డిని తక్కువ చేసి, రాక్షసానందం పొందాలని భావిస్తే అది కేటీఆర్‌కే చేటుగా పరిణమిస్తుంది. కేటీఆర్ తీరు మారకపోవటం వల్లనే శాసనసభ ఎన్నికల తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గుండు సున్నా దక్కింది. పంచాయతీ ఎన్నికల్లో 30శాతం స్థానాలు కూడా సాధించలేకపోయారు. ఆయన తీరు ఇలాగే కొనసాగితే ప్రజలు ఆ పార్టీని భూస్థాపితం చేస్తారని గుర్తించాలి.

# తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోంది



తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు.

ఖమ్మం జిల్లా, ఫిబ్రవరి 26 : తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ ఇవాళ(గురువారం) పరిశీలించారు. బాధితులను కేటీఆర్ పరామర్శించి, మాట్లాడారు. వచ్చే నెల 16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభమవుతుందని.. ఖమ్మం ప్రజల సమస్యను శాసనసభలో ప్రస్తావిస్తామని అన్నారు. మీ అందరికీ న్యాయం జరిగే వరకూ మీ పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని చెప్పుకొచ్చారు.ఇళ్లు కట్టిస్తాం..తాము అధికారంలోకి రాగానే మీ అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి.. ఇళ్లు కట్టిస్తామని మాజీమంత్రి కేటీఆర్ భరోసా కల్పించారు. అందరూ ధైర్యంగా ఉండాలంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని.. ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని విమర్శించారు.అన్యాయం చేయలేదు..కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరికీ తాము అన్యాయం చేయలేదని మాజీమంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని.. మీ అందరికీ అదే ప్రాంతంలో, అక్కడే ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారందరికీ అండగా నిలబడాలని తాను ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. ఇళ్ల కూల్చివేతపై కోర్టుకి కూడా వెళ్లామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుండా మీ తరఫున తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# ఖర్గేని కలిసిన జగ్గారెడ్డి.. అసలు విషయమిదే..



ఢిల్లీ, ఫిబ్రవరి 26 : ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఇవాళ(గురువారం) ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కూడా ఈ విషయంపై మాట్లాడానని, వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి రాజ్యసభ ఇవ్వాలని కోరానని అన్నారు.

భారత్ విషయంలో వెనక్కు తగ్గిన కెనడా!

భారీ అగ్ని ప్రమాదం...ఎగసిపడుతున్న మంటలు

ఇదే విషయంపై రాహుల్ గాంధీని, మల్లికార్జున్ ఖర్గేని కలవడానికి ఢిల్లీకి వచ్చానని తెలిపారు. రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వి. హనుమంతరావు. జెట్టి కుసుమ కుమార్‌లకు రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరానని తెలిపారు. జెట్టి కుసుమ కుమార్.. యూత్ కాంగ్రెస్ లీడర్‌గా, స్టూడెంట్ లీడర్‌గా.. కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నారని ప్రస్తావించారు. జెట్టి కుసుమ కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటర్స్ అని, వాళ్ల కుటుంబం నుంచి అంతా కాంగ్రెస్‌లోనే ఉన్నారని గుర్తుచేశారు. హనుమంతరావు తెలంగాణలో అనేక మంది ముఖ్యమంత్రులతో పని చేశారని వెల్లడించారు. మూడు సార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఆయనకు రాజీవ్ గాంధీ , సోనియాగాంధీ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. వి.హనుమంతరావు చురుకైన వ్యక్తి అని, ఆయనకు మరోసారి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని ఖర్గేను కోరానని అన్నారు. కమిటీలో చర్చిస్తామని ఖర్గే హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు

# కేటీఆర్ అండ్ కో శవాల మీద పేలాలు ఏరుకుంటున్నారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26:**
బావా, బావమరిది పెయిడ్ ఆర్టిస్టులతో తమ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఒళ్లంతా విషాన్ని నింపుకుని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎక్కడ ఏ ఘటన జరిగినా కేటీఆర్ అండ్ కో శవాల మీద పేలాలు ఏరుకుంటున్నారని ఆగ్రహించారు. ఏ ఎన్నికలొచ్చినా కాంగ్రెస్ ప్రజాదరణ పొందుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ గెలుపును జీర్ణించుకోలేక బావ, బావమరిది, ఫాంహౌస్ నాయకులు.. ప్రజలు అసహ్యించుకునేలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇవాళ(గురువారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. ప్రాజెక్టులు, నదీ జలాలపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే తక్కువ ఖర్చుతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పనులు ప్రారంభించారని ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు పనుల కోసం రూ.5, 600కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. అలాంటి ప్రాజెక్టు కాదని వారి అకౌంట్లు నింపుకోవడానికి కాళేశ్వరం కట్టారని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ పేకమేడలా కూలింది..బీఆర్ఎస్ అధికారంలో ఉండగా 162 టీఎంసీలు లిఫ్ట్ చేసి 60 టీఎంసీలు తిరిగి సముద్రంలోకి వదిలేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అద్భుతమని చెప్పిన కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ అధికారంలో ఉండగానే పేకమేడలా కూలిందని ఎద్దేవా చేశారు. పిల్లర్లు కుంగిపోయాయని.. బ్యారేజీలు లీక్ అయ్యాయని అన్నారు. కమిషన్‌తో విచారణ జరిపిస్తే వారి గట్టు రట్టు అయిందన్నారు. సీబీఐ విచారణకు అప్పగిస్తే ఇప్పటి వరకు కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమని చెప్పుకొచ్చారు. అది బీజేపీ, బీఆర్ఎస్ బంధానికి నిదర్శనమని అన్నారు. కాళేశ్వరం, సీతారామ కింద ఆయకట్టు రాలేదని చెప్పారు. బావ, బావమరుదులు రంకెలు వేయడం తప్పా.. చర్చకు రారని ధ్వజమెత్తారు.అసెంబ్లీకి రమ్మంటే రారు..ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రమ్మంటే రారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ హక్కులు వదులుకోమని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. అయినా వారి యూట్యూబులతో వంకర మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కమిషన్ వచ్చే పనులు మాత్రమే చేశారని.. అయినా ఆ ప్రాజెక్టులను తాము సరిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే నెల 16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభం అవుతోందని.. పారిపోకుండా రండి అన్ని అంశాలపై చర్చిద్దామని సవాల్ విసిరారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా రావాలని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ స్వార్థం వల్ల రాష్ట్రం 15ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆగ్రహించారు.ఖమ్మం వెలుగుమట్ల ఘటనపై పొంగులేటి స్పందన..ఖమ్మం వెలుగుమట్ల ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. పేదలు కాంగ్రెస్ పేటెంట్ అని వ్యాఖ్యానించారు. తమది పేదల ప్రభుత్వమని తెలిపారు. తెలంగాణ హైకోర్టు ఆర్డర్ మేరకు వెలుగుమట్లలో భూదాన్ భూములని కులగొట్టింది వాస్తవమేనని చెప్పుకొచ్చారు. వెలుగుమట్లలో 2023లో బీఆర్ఎస్ కూడా అక్కడ ఇళ్లు కూలగొట్టిందని ప్రస్తావించారు. ఖమ్మంలో నష్టపోయిన నిరుపేదలందరికీ న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మాటిచ్చారు. కేటీఆర్ అండ్ కో చేసే గ్లోబల్ ప్రచారాన్ని ఎవరు నమ్మొద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక








## టీమిండియా సెమీస్‌కు

# చేరుకుంటుందా

టీమిండియా సెమీస్‌కు చేరుకుంటుందా విండీస్‌పై సఫారీలు విజయం సాధించడంతో డిఫెండింగ్ ఛాంపియన్, టోర్నీ ఫేవరెట్‌గా తాజా టీ-20 ప్రపంచకప్‌లో బరిలోకి దిగిన టీమిండియాకు సూపర్-8లో దక్షిణాఫ్రికా గట్టి షాకిచ్చింది. టీమిండియాను చిత్తు చేసి ఘన విజయం సాధించింది. దీంతో టీమిండియా సెమీస్ అవకాశాలు కాస్త సంక్లిష్టంగా మారాయి.

టీమిండియా సెమీస్‌కు చేరుకుంటుందా.. విండీస్‌పై సఫారీలు విజయం సాధించడంతో.. డిఫెండింగ్ ఛాంపియన్, టోర్నీ ఫేవరెట్‌గా తాజా టీ-20 ప్రపంచకప్‌లో బరిలోకి దిగిన టీమిండియాకు సూపర్-8లో దక్షిణాఫ్రికా గట్టి షాకిచ్చింది. టీమిండియాను చిత్తు చేసి ఘన విజయం సాధించింది. దీంతో టీమిండియా సెమీస్ అవకాశాలు కాస్త సంక్లిష్టంగా మారాయి. అయితే అదే దక్షిణాఫ్రికా ఈ రోజు (గురువారం) మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో విండీస్‌ను చిత్తు చేసి టీమిండియాకు ఆనందాన్ని అందించింది. ఆ గెలుపు దక్షిణాఫ్రికా కంటే టీమిండియా అభిమానులనే ఎక్కువ సంతోషపెట్టిందిభారీ అగ్ని ప్రమాదం...ఎగసిపడుతున్న మంటలుప్రస్తుతం గ్రూప్-1 పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా (4 పాయింట్లు), విండీస్ (2 పాయింట్లు) జట్లు తొలి రెండు స్థానాల్లోనూ ఉన్నాయి. భారత్, జింబాబ్వే జట్లు ఇంకా ఖాతాలు తెరవలేదు. ప్రస్తుతం చెన్నైలో జింబాబ్వేతో జరుగుతున్న మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 256 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ఏదైనా అద్భుతం జరిగితే తప్ప టీమిండియా గెలుపు లాంఛనంగానే కనబడుతోంది ఈ మ్యాచ్‌తో పాటు ఆదివారం విండీస్‌తో జరిగే మ్యాచ్‌లో కూడా టీమిండియా గెలిస్తే పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా తర్వాత రెండో స్థానంలో నిలుస్తుంది (౹20 ఔశితీశ్రీస జబజూ జూశీఱత్‌ఖఎశ్రీవ). రెండు మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధిస్తే నెట్ రన్‌రేట్‌తో పని లేకుండా టీమిండియా సెమీస్‌కు చేరుకుంటుంది. దక్షిణాఫ్రికా ఇప్పటికే రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచి గ్రూప్-1లో అగ్రస్థానంలో ఉంది. ఈ రోజు మ్యాచ్‌లో ఓడిపోతే జింబాబ్వే ఇంటి దారి పడుతుంది. ఆదివారం భారత్, వెస్టిండీస్ మధ్య జరిగే మ్యాచ్‌లో గెలిచే జట్టు సెమీస్‌కు చేరుతుంది.






తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక
జనరల్ న్యూస్
శుక్రవారం
27.02.2026







# 'మేడ్ ఇన్ కొరియా' వచ్చేది ఎప్పుడంటే

హీరోయిన్ ప్రియాంకా అరుళ్ మోహన్ ప్రధాన పాత్రలో 'మేడ్ ఇన్ కొరియా' సినిమా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని మార్చి 12న విడుదల చేయనున్నారు. రా. కార్తీక్ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ సినిమా చిత్రీకరణ పనులు కొంతకాలం మందకొడిగా సాగాయి. ఇప్పుడు పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తి చేసుకుని నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమా వివరాలను దర్శకుడు కార్తీక్ వివరిస్తూ 'కుగ్రామంలో జన్మించిన యువతి ఏదో ఒక రోజున దక్షిణ కొరియాకు వెళ్లాలన్న కలల్లో జీవిస్తుంది. ఆ కలను నిజం చేసే ప్రయాణమే ఈ చిత్రకథ. రైజ్ ఈస్ట్ పతాకంపై ఇది తెరకెక్కింది. షెన్ బా అనే యువతి ఈ కథ చెబుతుంది.

కొరియా సంస్కృతి సంప్రదాయాలపై చిన్న వయసు నుంచే ఎంతో మక్కువ కలిగిన ఆ యువతి నిజ జీవితంలో ఆ అనుభవాన్ని పొందిందా? ఈ ప్రయాణంలో ఆమె ఎదుర్కొన్న ఒడిదుడుకులు ఏంటి? తదితర అంశాలతో ఒక ఎమోషనల్ జర్నీనే 'మేడ్ ఇన్ కొరియా'. పైగా కొరియన్, తమిళ సంస్కృతుల మధ్య లోతైన చారిత్రక సారూప్యతలు నన్ను ఎంతగానో ఆకర్షించాయి. అవి నా హృదయానికి మరింత దగ్గర కావడంతో ఈ స్ఫూర్తిదాయకమైన కథ చెప్పడానికి నన్ను ప్రేరేపించాయి. ఇందులో సౌత్ కొరియా నటుడు పార్క్ హైజిన్ ఓ ప్రధాన పాత్రను పోషించారు'

